



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 1 నవంబర్ 2025 : పేజీలు 11


## రంగారెడ్డి డీసీసీ...

# ఢీ అంటే ఢీ

### ఆ ఇద్దరి మధ్యే పోటీ

- అధ్యక్ష పీఠం పామెన భీమ్ భరత్ కే దక్కనున్న అవకాశం?
- రాజిరెడ్డికి వద్దంటున్న సీనియర్లు
- ఏఐసీసీ, టీపీసీసీకి ఫిర్యాదు
- జిల్లా పగ్గాలు ఈసారి ఎస్సీ నేతకు అప్పగించాలంటున్న నేతలు
- హస్తం పార్టీలో తారుమారవుతున్న అంచనాలు
- అందరి చూపు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి ఎంపిక పైనే...



పామెన భీంభరత్



రాజిరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిపై రోజురోజుకూ అంచనాలు తారుమారవుతున్నాయి. ఊహకందని విధంగా ఏఐసీసీ అధిష్టానం డీసీసీ పదవుల భర్తీ చేపట్టనుండటంతో అసలు పదవి ఎవరికి వస్తుందోనన్న చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది. డీసీసీ పదవి ఎన్నిక ప్రక్రియలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పరిశీలకులు అక్టోబర్ 16 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించారు. చేవెళ్ల, మహేశ్వరం, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, కల్వకుర్తి శాసన సభ నియోజకవర్గాల్లో సమావేశాలను నిర్వహించి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను తీసుకుని ఢిల్లీలోని ఏఐసీసీ పెద్దలకు అందజేశారు. ఇప్పటికే హైకమాండ్ పరిశీలకులతో చర్చించి నిర్ణయం తీసుకున్నా రు. త్వరలోనే అధ్యక్షుడిని ప్రకటించనున్నా రు. అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన ఆలస్యం చేస్తుండటంతో ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. అలాగే పార్టీ కేడరలో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. కొత్తగా జిల్లా బాస్ ఎవరనే ఆశగా ఆత్రుత ఏర్పడింది. అధికార పార్టీలో ప్రముఖంగా ఇద్దరు పేర్లు వినిపిస్తున్నాయి. డీసీసీ రేసులో ఆ ఇద్దరి మధ్యే తీవ్ర పోటీ ఏర్పడింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నాగోల్ నుంచి పోటీ చేసి ఓటమి చెందిన రాజిరెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన పామెన భీంభరత్ మధ్య పోటీ ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అధ్యక్ష స్థానం కోసం అవకాశం ఉన్న ఇరువురు ఎవరి వారు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. తమకే పదవి వస్తుందన్న ధీమాతో ఉన్నారు. పస్తుతం డీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్న రాజిరెడ్డిది వరంగల్ జిల్లా, జనగాం అసెంబ్లీ నియోజకవర్గం చెరియాల్ మండలం, వీరన్నపేట గ్రామం. రాజిరెడ్డి స్థానికేతరుడని పార్టీలో ప్రచారం జోరందుకుంది. ఈయన ప్రభుత్వంలో కీలక అధి నేతకు అధిక సాన్నిహిత్యం, బంధువు కావడంతో బంధు ప్రీతితో రాజిరెడ్డి పేరు ఖరారు చేస్తున్నట్లు ఇటీవల ప్రచారం జోరందుకుంది. దీంతో పార్టీలో కొందరు సీనియర్లు రాజిరెడ్డిని వ్యతిరేస్తూ, అధ్యక్ష పదవి కట్టబెట్టరాదంటూ ఇప్పటికే ఏఐసీసీ, టీపీసీసీకి ఫిర్యాదు చేశారు. డీసీసీ ఎన్నికలో రాజిరెడ్డి పేరును అధిష్టానం మరోసారి ఆలోచించాలని కోరుతున్నారు. పూర్తి పారదర్శకంగా డీసీసీ ఎన్నిక జరిగేలా చర్యలు తీసుకోవాలం టున్నారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం సేవలందించిన నేతకు జిల్లా పగ్గాలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఈ సారి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గానికి డీసీసీ పదవి దక్కలేదంటున్నారు.



మిగతా 3లో

### జిల్లా ఖనిజాలపై

# సమగ్ర నివేదిక సిద్ధం

- జిల్లా ప్రజల సూచనలు, అభ్యంతరాలు కోరిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్,31):** జిల్లా పరిధిలో బిల్డింగ్ స్టోన్, రోడ్ మెటల్ మరియు గ్రావెల్ తవ్వకాలపై సమగ్ర జిల్లా స్థాయి నివేదిక (District Survey Report-DSR) సిద్ధం చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో గల సాంకేతిక శాఖలైన నీటిపారుదల, భూగర్భజల, గనులు మరియు భూగర్భ శాఖ, టి.ఎస్.ఎం.డి.సి., అటవీ, రెవెన్యూ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయాలు తమ శాఖల వారీగా నివేదికలను సమర్పించాయి. సంబంధిత శాఖల నివేదికలను సమగ్రంగా పరిశీలించి జిల్లా స్థాయి సమగ్ర నివేదిక (DSR) గా రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ నివేదికను ప్రజల అవగాహనార్థం జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in నందు పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ నివేదికపై తమ అమూల్యమైన సలహాలు, సందేహాలు లేదా అభ్యంతరాలు ఉంటే అక్టోబర్ 31 నుండి నవంబర్ 20 లోపు admgmedchal@gmail.com కు పంపవచ్చని జిల్లా కలెక్టర్ మను చౌదరి కోరారు. ప్రజల సూచనలతో నివేదిక మరింత సమగ్రంగా మారుతుందని, ఖనిజ వనరుల సద్వినియోగం, పర్యావరణ పరిరక్షణ దిశగా ఇది ఉపయోగ పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలపై నిర్లక్ష్యం వద్దు

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



గూగుల్ మీట్ ద్వారా మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) :** నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేంది లేదని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా సంచాయి జనభాగదారి పథకంపై ఎంపిడీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌తో సమీక్షించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్‌వెల్ రీచార్జ్ వంటి వాటిపై గత సమావేశంలో లక్ష్యాలను చేరుకోవాలని చెప్పినప్పటికీ.. నిర్లక్ష్యంగా ఉన్నారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రెండు రోజుల్లో పనుల నివేదిక సమర్పించాలని ఆయన తెలిపారు. ఈ మీటింగ్‌లో డీఆర్‌డీఏ పీడి శ్రీలత, అదనపు పీడి సుభాషిని, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎస్పీలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)**: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు."రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి, జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్ట వుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని 'జాతీయ ఐక్యతా దినోత్సవం'గా జరుపుకోవడం మనందరి అదృష్టం.

మిగతా 3లో

## కార్మికులకు కష్టజీవులకు అండ : ఏఐటీయూసీ



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలను శంషాబాద్ లో నిర్వహిం చిన నాయకులు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ.. 106 సంవత్సరాల కింద 1920 అక్టోబర్ 31న భారతదేశంలో ఏఐటియుసి ఆవిర్భవించింది అని పర్వతాలు తెలిపారు. ఆనాటి నుండి కార్మికులకు అండగా కష్టజీవులకు అండగా పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా దోపిడిదారులకు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నదని పర్వతాలు తెలిపారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కనీస వేతనాలు పెంచాలని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి నిరంతరం పోరాడుతూనే ఉందని ఆయన అన్నారు. ఏఐటియుసి సంఘంలో కార్మికులు చేరి తమ కోరికల సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకరాజు అధ్యక్షుడు నరేష్ కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి వెంకట్

**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)ః** దోమ మండల విద్యాధికారి వెంకట్ కిష్టాపూర్ కాంప్లెక్స్ లోని ప్రాథమిక పాఠశాల పలుగు తండా, ప్రాథమిక పాఠశాల కుమ్మరి కుంట తండా, ప్రాథమిక పాఠశాల కిష్టాపూర్ పాఠశాలను సందర్శించారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగితెలుసుకున్నారు. అలాగే యస్ ఏ 1 ప్రశ్న పత్రాలను పరిశీలించారు. కిష్టాపూర్ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో భాగంగా కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, లాల్య నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంతయ్య ,పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదే విదంగా మధ్యాహ్నం 2:00 గంటలకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమ (బాయ్స్) పాఠశాలలో యూ డైస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి యూ డైస్ ఫార్మాట్స్‌పై పలు అంశాలను ప్రదానోపాధ్యాయులతో చర్చించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు



అందరూ యూ డైస్ ఫార్మాట్స్ ను రెండు రోజుల్లో పాఠశాల వివరాలు అన్ని ఆన్లైన్ చేసి మనువెల్ రిపోర్ట్ రెండు జతల రిపోర్టును సంబంధిత కాంప్లెక్స్ లో సబ్మిట్ చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో, లాల్య నాయక్, రూప్సింగ్ సార్, బాబుచంద్ ,ఆర్ పి వెంకట చారి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్‌పిలు,కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

## రిజర్వేషన్ సాధనకు సంసిద్ధులు అవ్వండి...

**గ్రే కలర్ సమావేశంలో పాల్గొని మండల బీసీలకు పిలుపునిచ్చిన యాదయ్య గౌడ్**



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31): 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గ్రే కలర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక వివరించారు. సమావేశంలో పాల్గొన్న యాచారం మండలం నంది వనపర్తి గ్రామానికి చెందిన అడ్వకేట్ ముక్తాల యాదయ్య బీసీల ఉద్యమ కార్యాచరణలో భాగంగా మండల కేంద్రంలోని బీసీలంతా ఏకమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు యాచారం మండల కేంద్రంలో నంది వనపర్తి గ్రామానికి చెందిన అడ్వకేట్, గతం లో మండల జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసిన ముక్తాల యాదయ్య విలేకర్ల తో మాట్లాడుతూ... ఎంతోమంది మేధావుల సలహాలు, సూచనలతో 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ప్రణాళిక రూపు దిద్దుకుందని, రిజర్వేషన్ సాధన కోసం బీసీలంతా ఏకమై ముక్తకంఠంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా 42 శాతం బిసి రిజర్వేషన్ అంశము 9వ షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగం ప్రకారము 42 శాతం రిజర్వేషన్ సాధించడం కోసం బిసి, ఎస్సీ ఎస్టీలు అందరూ కలిసి మూ కుమ్మడిగా ఉద్యమానికి సహకరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్ సాధన కార్యక్రమంలో భాగంగా నవంబర్ 3న మండల రెవెన్యూ తహసిల్దార్ ముట్టడి, వినతి పత్రం ఇవ్వాలని, నవంబర్ 4 జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం, 6 వ తేదీ రాష్ట్రస్థాయిలో చీఫ్ సెక్రటరీకి వినతి పత్రం ఇవ్వడానికి బీసీలంతా కదలాలని, 7 వ తేదీ 42 శాతం బీసీ రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని, 10 వ తేదీ సమితి ఆధ్వర్యంలో కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున బీసీలు కదలాలని, బీసీ వాదాన్ని వినిపించాలని వెల్లడించారు.

## ఘనంగా రన్ ఫర్ యూనిటీ...



**దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(అక్టోబర్ 31):** జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా. రన్ పర్ యూనిటీ ఎస్ఐ రాజ్ కుమార్ నిర్వహించరు.రెండు కిలోమీటర్లు పరుగు పందెం పెట్టారు ఈ పరుగు పందెంలో వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. దీంట్లో అనిల్ కుమార్ అనే యువకుడు మొదటి స్థానంలో నిలిచాడు. మొదటి స్థానంలో వచ్చిన యువకునికి మోమెంటం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశ ప్రజలు ఐక్యంగా ఉండాలనే సందేశాన్ని ఇవ్వడం కోసమే రన్ పర్ యూనిటీ నిర్వహించడం జరిగింది అన్నారు.యువకులు ఇలా రనింగ్ చేయడం తో ఆరోగ్యంగా ఉంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్,వెంకటేష్,పోలీస్ సిబ్బంది వివిధ గ్రామల యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎమ్మెల్యే



**యాలాల మేజర్ న్యూస్:(అక్టోబర్ 31)** మండలంలోని సంగెంకుర్దు గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ హన్మంత్ ముదిరాజ్ దంపతుల కుమారుడు నవీన్ కుమార్ ముదిరాజ్ & వర్ష వివహం హైదరాబాద్‌లోని ఆరంఘర్ మెట్రో కన్వెన్షన్ హల్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ మంత్రి వాకటి శ్రీహరి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ ఈ వేడుకలకు హాజరై ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ కో అప్షన్ సభ్యులు అక్బర్ బాబా అమృతప్ప, తదితరులు పాల్గొన్నారు

## మహిళలుకు పోలీస్ భరోసా కేంద్రం

**శంషాబాద్ లో ప్రారంభించిన తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి**





శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) : మహిళలు చిన్నారులకు పోలీస్ భరోసా భద్రత కల్పించేందుకు శంషాబాద్ డీసీపీ కార్యాలయం ప్రాంగణంలో భరోసా కేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఈ 33వ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ... మహిళలు చిన్నారులకు పోలీస్ భరోసా భద్రతా కోసం ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 2016 లో మొదటి భరోసా కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో మరో ఆరు జిల్లాలలో ఈ కేంద్రాలను ప్రారంభించనున్నట్టు తెలియజేశారు. మహిళలు, చిన్నారులు, బాలికలకు భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కొన్ని విషయాలను పోలీస్టేషన్లో మనసు విప్పి చెప్పుకోలేరని, అలాంటి వారికి భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. భరోసా కేంద్రాల్లో నిపుణులైన కౌన్సిలర్లు ఉంటారని, వారి ద్వారా బాధితులకు సత్వర సాంత్వన చేకూరుతుందని పేర్కొన్నారు. ఉమెన్ అండ్ చైల్డ్ వింగ్ ఆధ్వర్యంలో భరోసా కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కేంద్రాల్లో బాధితుల మహిళలు చిన్నారులకు ఆర్థిక సాయం కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఉమెన్ సేఫ్టీ అడిషనల్ డైరెక్టర్ చారు సిన్హా, శంషాబాద్ డిసిపి రాజేష్, ఏసిపి శ్రీకాంత్ గౌడ్, ఇన్స్పెక్టర్ బాలరాజు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న 8 సెల్ పోన్‌లను అప్పగింత: పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్లోబర్ 31)ః పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన ఎనమిది మిస్ అయిన సెల్ ఫోన్‌లను శుక్రవారం పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ , హెచ్‌సీ రఫీక్‌లు వారికి అప్పగించారు. గత కొంత కాలం క్రితం మిస్ అయిన సెల్ ఫోన్‌ల లబ్ధిదారులు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదులు చేశారు. వాటి యెక్క లొకేషన్ తెలసుకోని ఎనమిది ఫోన్‌లను రికవరి చేసి పిర్యాదు దారులకు అందచేయడం జరిగిందని ఎస్ఐ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ కానిస్టేబుల్ రమేష్‌లు కూడ పాల్గోన్నారు.



## నవీన ఆదర్శలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 31): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని శుక్రవారం కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివి.నరేశ్ రాజ్ విద్యార్థులకు వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర గురించి వివరించారు. అక్టోబరు 31న జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాల నివారణ



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 31):** అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని కొడంగల్ అగ్నిమాపక కేంద్రం అధికారి పి.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌లు, కండక్టర్‌లకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. చిన్న నిర్లక్ష్యంతోనే పెద్ద, పెద్ద ప్రమాదాలు సంభిస్తున్నాయన్నారు. బస్సుల్లో ఫైర్ ఎక్సింగ్గుషేర్ అమర్చుకోవడంతో పాటు గ్లాస్ బీటింగ్ హ్యామర్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో తడబడకుండా చాకచక్యంగా ప్రయాణికులను కాపాడే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

**మొదటిపేజీ తరువాయి...** ఈ 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి. స్వాతంత్ర్యం తరువాత, సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నాం. యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలి. దేశాభివృద్ధి లో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో



రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు.

జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పి వీరేష్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఆర్ఐ డేవిడ్, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్‌సింగారంలో అభివృద్ధి పనుల పరిశీలన

### హెచ్ఎండీఏ అధికారులతో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) :
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్‌సింగారం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలంటూ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి గతంలో హెచ్ఎండీఏ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హెచ్ఎండీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ల్యాండ్ పూలింగ్ ప్రాజెక్ట్ అమలులో ఉన్నందున గ్రామం వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గ్రామం నుంచి గౌరెల్లి ప్రధాన రహదారి అభివృద్ధికి రూ.5 కోట్లు, ఔట్‌లెట్ వద్ద తుఫాను నీటి పారుదల వ్యవస్థకు మరో రూ.5 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.2.5 కోట్ల నిధులు కేటాయించాలని సుధీర్‌రెడ్డి సూచించారు. హెచ్ఎండీఏ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానంద్, హెచ్ఎండీఏ డీఈ సత్యప్రసాద్ లు పరిశీలన జరిపి సుధీర్‌రెడ్డితో చర్చించారు.ల్యాండ్ పూలింగ్‌తో ఈ ప్రాంతం




సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని, హెచ్ఎండీఏ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డీఈ మహిపాల్, హెచ్ఎండీఏ ఏఈ వెంకటేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బద్దం కుమార్, తదితర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఫార్మసీరంగం భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకమైన పాత్ర పోషించనుంది:ఎస్వీఎన్ రాజు

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 31):**



ఫార్మసీ రంగం భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా కీలకమైన పాత్ర పోషించనుందని ఐజాంట్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్వీఎన్ రాజు అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఆటనమస్ ఇన్‌స్టిట్యూషన్‌లో ఫార్మసీ విద్యార్థుల ఒరియెంటేషన్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన ఎస్వీ రాజుమాట్లాడుతూ ఫార్మసీ కేవలం మందులు తయారు చేసే రంగం కాదని పరిశోధన, అభివృద్ధి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచే సేవారంగమనీ అన్నారు. ఫార్మసీ రంగం దేశానికి సమాజానికి సేవ చేయడానికి గొప్ప వేదిక అని విద్యార్థులను ప్రేరేపించారు.
విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, దృఢనిశ్చయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి చైర్మన్ ఏవి రమణా రెడ్డి, డైరెక్టర్ డా. మల్లాడి రామకాంత్ రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపల్ డా. కె. శ్రవణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఎల్ఐజి కాలనీలో కార్డెన్ సెర్చ్

### - అనుమానితుల విచారణ



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) :** శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా రాచకొండ పోలీసులు విస్తృత కార్డెన్ సెర్చ్ చేపట్టారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు మల్కాజిగిరి జోన్ డీసీపీ పీ.వి. పద్మజారెడ్డి ఆధ్వర్యంలో పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో శుక్రవారం రాత్రి సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ పద్మజారెడ్డి మాట్లాడుతూ... శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారు అని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగిస్తున్నాం అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే స్పందిస్తాం అని తెలిపారు. సోదాల సందర్భంగా ఎల్ఎజీ కాలనీలోని ప్రతిబ్లాక్ లో సోదాలు నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్డెన్ సెర్చ్‌లో 7గురు పాతనేరస్థులతో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. 54.2 లీటర్ల లిక్కర్, పత్రాలు లేని 21 బైక్లు, 2 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. కార్డెన్ సెర్చ్ లో మల్కాజ్గరి ఏసీపీ చక్రపాణి, స్థానిక సీఐ రాజువర్మతో పాటు మరో 9 మంది సీఐలు, 22 మంది ఎస్ఐలు, 121 పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి డీసీసీ... ధీ అంటే ధీ...

మొదటిపేజీ తరువాయి...
జిల్లా ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జిల్లా పగ్గాలు చేపట్టిన వారిలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నేతలే ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి పాలనలో కూడ మేడ్చల్ జిల్లాకు చెందిన వ్యక్తే డీసీసీ పగ్గాలు చేపట్టారు. పశ్చిమ పశ్చి రంగారెడ్డి జిల్లాకు డీసీసీ పదవికి దక్కడం లేదు. ఈసారి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతకు జిల్లా పగ్గాలు అప్పగించాలని కోరుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో బలమైన ఎస్సీ నేత పామెన భీంభరత్ పేరు పరిశీలనలో ముందంజలో ఉంది. ఈయనకు జిల్లా పగ్గాలు కట్టబెట్టే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## మోమిన్ పేట్‌లోరన్ ఫర్ యూనిటీ




మోమిన్ పేట్,మేజర్ న్యూస్( అక్టోబర్ 31):ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదినాన్ని పురస్కరించుకొని మోమిన్ పెట్ మండలంలో శుక్రవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఎస్సై అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై అరవింద్ మాట్లాడుతూ.... సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని ఆయన ఆలోచనలు స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రన్ ఫర్ యూనిట్ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం, మండల నాయకులు ,వివిధ గ్రామాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు వెడల్పులో ఇల్లు పోయిన వారికి

## ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుంది...



దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):మండలం కేంద్రం లో ముఖ్యమంత్రి ఆదేశాలతో రోడ్డు వెడల్ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు మధ్యలో నుండి 40 పిట్లు తీసుకోవడం జరుగుతుంది అని ఆర్ అండ్ బీ ఏఈ తెలిపారు. రోడ్డు వైపు ఉన్న ఇల్లు నష్ట పోయినవారికి ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రవు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మెంబెర్ వీరన్న,మాజీ కో అప్షన్ జాకిర్,మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్,మాజీ ఉప్ప సర్పంచ్ సరోజ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

తేదీ:31.10.2025.

మేడ్చల్ జిల్లా కీసర మండలం పరిధిలోని కీసర గ్రామం, కీసర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉన్న 0.9909 హెక్టార్ల (మునుపటి విస్తీర్ణం 1.486 హెక్టార్ల నుండి సవరించబడిన) అటవీ భూమిని, Sy.Nos.126/A మరియు 126/AAలో ఉన్న భూములను చేరుకోవడానికి దారి ఏర్పాటు చేయుటకై శ్రీమతి శిద్దా లక్ష్మి పద్మావతి (R/o ఒంగోలు, ఆంధ్రప్రదేశ్) గారికి అనుకూలంగా మళ్లించుటకు భారత ప్రభుత్వం పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ (MoEF&CC), హైదరాబాద్ సబ్ ఆఫీస్ ద్వారా సూత్రప్రాయ (Stage-1) అనుమతి మంజూరు చేయబడినది.

ప్రతిపాదన నంబర్: FP/TG/ ROAD/ 477484/2024 ఆమోద తేదీ: 31.07.2025

మరిన్ని వివరాలకు దయచేసి అటవీ శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి: http://parivesh.nic.in

**సం/- శ్రీమతి శిద్దా లక్ష్మి పద్మావతి**
R/o ఒంగోలు, ఆంధ్రప్రదేశ్

## ఘనంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి...



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)ః ఉక్కుమనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని బిజెపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నరరేందర్‌రె డ్డి పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య భారతంలో సంస్థానాల వీలీనానికి ముంద డుగు వేసి నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, వందన నగేష్, మాజీ కో అప్షన్ సభ్యులు జోన్నాడ లక్ష్మి, సిహెచ్ ఇందిరా, చిలుకూరి బీరప్ప, ప్రధాన కార్యదర్శి శివరాంరెడ్డి, వినోద్, యాదయ్య, ఆనంద్‌రావు, రాజేష్, ఓర్స్ మధు, శంకర్, బి. శివకుమార్, మురళి భీమ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గణేష్, రాములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్

## దున్నపోతుల విన్యాసాలతో యాదవులు ఆకట్టుకున్నారు





మహేశ్వరం,మేజర్‌న్యూస్( అక్టోబరు 31): యాదవుల సంస్కృతికి ప్రతీక సదర్ అని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు అన్నారు.గురువారం రాత్రి మహేశ్వరం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. సంప్రదాయ పద్ధతిలో ఉత్సావభరిత వాతావరణంలో సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు.యాదవుల సంస్కృతి సాంప్రదాయాల ను ,భక్తి శ్రద్దలతో జరుపుకునే పండగఅని, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాటితో అద్భుతమైన ర్యాలీ నిర్వహించారు.దున్నపోతుల అలంకరణతో యాదవులు ప్రదర్శించిన విన్యాసాలతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో తుమ్మలూర్ మాజీ సర్పంచ్ కడారి జంగయ్యయాదవ్, పోతర్ల అంబయ్యయాదవ్, జె లక్ష్మయ్య యాదవ్,మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్, కార్యదర్శులు జెల్ల నాగేష్ యాదవ్, మేకల శ్రీనివాస్‌యాదవ్, తెల్జరీ శ్రీశైలం యాదవ్, వంగూరి మల్లేష్ యాదవ్, ఆవులకాడి శ్రీశైలం యాదవ్, జెల్ల రాఘవేందర్ యాదవ్, ఆవులకాడి మహేష్ యాదవ్, పాండు యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మునగాపాటి న వీన్, ఆనందం, కాకి ఈశ్వర్, యాదవ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## – కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి

కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 31): ఉచిత అంబులెన్స్‌ను కొందుర్గు, జిల్లేడ్–చౌదరిగూడ మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి కోరారు. శంషాబాద్‌లోని లీమ్స్ ఆసుపత్రి వారి సహకారంతో కొందుర్గు ఉమ్మడి మండలానికి కేటాయించిన ఉచిత అంబులెన్స్‌ను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లడుతూ కొందుర్గు, జిల్లేడ్–చౌదరిగూడ మండలాల ప్రజలు వైద్య అవసరాల కోసం, అత్యవసర పరిస్థితుల్లో ఉచిత అంబులెన్స్‌ను వినియోగించుకోవాలని, కొందుర్గు, షాద్‌నగర్, శంషాబాద్ వరకు రోగులను ఉచితంగా తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బందమీది పెంటయ్య, కె రాములు గౌడ్, బి మాణయ్య, ఎండి ఫయిమోద్దీన్, గంట్ల మనోహర్, ప్రసాద్, చేవెళ్ల కృష్ణయ్య, బి మల్లేష్ గౌడ్, జి సుదర్శన్ గౌడ్, టి గోపాల్, వేణు, డి శ్రీను, నిర్మల్, బి అశోక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం :మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31)ః వల్లభాయ్ పటేల్ భారత జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వల్లభాయ్ పటేల్ భారత జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. జాతి ఐక్యత కోసం తుది శ్వాస విడిచే వరకు కృషి చేశారన్నారు. అఖండ భారత్ పునర్ నిర్మాణమే లక్ష్యంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ పని చేశారన్నారు. పటేల్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండన్నగారి వెంకట్‌రెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, బాలయ్య, లింగారెడ్డి, అత్తెల్లి మధుసూదన్‌రెడ్డి, చీర శ్రీనివాస్‌యాదవ్, పెద్దోళ్ల కృష్ణ, పీసరి శ్రీకాంత్, పల్గుట్ట బాలయ్య, ఆలూర్ కృష్ణ, మల్గారి మధుకర్‌రెడ్డి, అల్లాడ అభిషేక్‌రెడ్డి, పి.వెంకటేష్, చాకలి శ్రీనివాస్, జై.సింహారెడ్డి, పురుషోత్తంరెడ్డి, దామోదర్‌చారి ఉన్నారు.

# భారతదేశ ఐక్యత స్ఫూర్తి ప్రతీక సర్ధార్ వల్లభాయ్ పటేల్ : సీఐ కె.సీతారాం

కందుకూరు,మేజర్‌న్యూస్(అక్టోబర్ 31): భారతదేశ ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక ఉక్కుమనిషి, మాజీ హోంమంత్రి సర్ధార్ వల్లభాయ్‌పటేల్ అని సీఐ కె.సీతారాం కొనియాడారు. పటేల్ 150 జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్ఐలు పరమేష్, మహేందర్, విద్యామయి కళాశాల ప్రిన్సిపల్ బాల్‌రాజ్, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా 2 కిలోమీటర్ల మేర రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించి సమైక్యత భావాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ..యువతలో జాతీయభావం, దేశభక్తి ,ఐక్యత స్ఫూర్తి నింపే ప్రయత్నమని తెలిపారు.



## చిన్న మహిళా సంఘాలు ప్రతి నెల సమావేశాలను నిర్వహించుకోవాలి : డిపిఎం యాదయ్య



కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 31): చిన్న మహిళా సంఘాలు ప్రతి నెల తప్పని సరిగా సమావేశాలను నిర్వహించుకోవాలని డిపిఎం యాదయ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్యా భవనంలోని సమావేశం మందిరంలో వివోఎల్‌లకు సంఘాలు, సంఘ బంధాలు, సంఘమిత్రలను ఏ రకంగా చేసుకోవాలని అంశంపై జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశ అనంతరం డిపిఎం యాదయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల్లోని సభ్యులందరు ఆర్థికంగా ఎదిగేందుకు సహకారం అందించాలని, ప్రతి నెల సమావేశంలో బ్యాంక్ లింకేజీలు, సీఎఫ్‌లు గ్రౌండింగ్ ను సమన్యయంతో చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొందుర్గు మండల ఇంఛార్జి ఏపిఎం హరిలాల్, సీసీలు అంజయ్య, శ్రీలక్ష్మి, జంగయ్య, మల్లేష్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు మారుపేరు సర్దార్ వ్లభాయ్ పటేల్

### మాజీతాజా సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 31): ఉక్కుమనిషి, మాజీ హోంమంత్రి సర్ధార్ వల్లభాయ్‌పటేల్ దేశఐక్యతకు మారుపేరుగా నిలిచారని మాజీ తాజా సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. వల్లభాయ్‌పటేల్ 150 వ జయంతిని సందర్భంగా శుక్రవారం మండలంలోని గుమ్మడవెల్లిలో గ్రామశాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్, బూత్ అధ్యక్షులు తాళ్ల విష్ణుగౌడ్, నాగటి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం సిద్దించినప్పుడు దేశంలో అనే సంస్థానాలను ఉండేవని వాటిని ఒకే సార్వభౌమ దేశంగా ఏర్పాటు చేయాలనే మహత్తరమైన కార్యాన్ని తలపెట్టిన గొప్ప నాయకుడని కొనియాడారు. పటేల్ చూపిన ఐక్యత మార్గాన్ని అనుసరించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గౌర వెంకటేష్, సీనియర్ నాయకులు గడిగె మహేందర్, శ్రీనివాస్, ఏకుల లింగం, సీముంతల మహేందర్,గ్రామ పెద్దలు పల్స దర్శన్ గౌడ్, గౌని మల్లేష్, తాళ్ల యాదగిరి. ముని కుమార్, కామాటి నర్సింహ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావును పరామర్శించిన కేశంపేట బీఆర్ఎస్ నాయకులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును కేశంపేట మండల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవల హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి చెందారు. నాయకులు సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు జగన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లెంకపోతుల కుమార్‌గౌడ్, మామిడి యాదయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ విగ్రహాన్ని తాండూర్‌లో ఏర్పాటు చేయాలి

● ఎంపీ ,ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ సహకరించాలి ● భారతదేశ సమైక్యత ఐక్యత కోసం పటేల్ సేవలు మరువలేనివి ● సర్దార్ పటేల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా జయంతి ఉత్సవాలు ● పాల్గొన్న వివిధ వర్గాల ప్రతినిధులు



**తాండూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతిను పురస్కరించుకుని, తాండూర్ సర్దార్ పటేల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవార నాడు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సర్దార్ పటేల్ అసోసియేషన్ సభ్యులు, బీసీ నాయకులు, పలువురు రాజకీయ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొని సర్దార్ పటేల్ చిత్రపటానికి పుష్పమాలలు అర్పించి నివాళులర్పించారు. భారతదేశ సమైక్యత, ఐక్యతకోసం పటేల్ గారు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పలువు రు నాయకులు మాట్లాడుతూ...... సుమారు 20 ఏళ్ల క్రితం మున్సిపల్ కౌన్సిల్‌లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, తాండూర్ మల్లప్ప మడిగా ప్రాంతానికి సర్దార్ పటేల్ చౌక్ గా నామకరణం చేసినట్లు గుర్తు చేశారు.అయితే, ఇప్పటివరకు అక్కడ పటేల్ విగ్రహం ఏర్పాటవడం లేదని విచారం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో సర్దార్ పటేల్ విగ్రహం ప్రతిష్ట కోసం అన్ని పార్టీ నాయకులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రతినిధులు సర్దార్ పటేల్ ,అసోసియేషన్ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్,కోటం సిద్ధలింగం,గడ్డం వెంకటేష్,జోసఫ్, రాయల్ రాజ్ కుమార్,టైలర్ రమేష్,నాగరం మల్లేశం,కృష్ణ ముద్రాజ్,రజనీకాంత్, మహేష్ ఠాకూర్,బంటారం భద్రేశ్వర్,అనిల్ బాండ్,చౌకిదర్ చందు,మంతటి రాజు,యాసర్, పరమేష్, అజయ్, పర్యాద రామకృష్ణ, అనిత, జగదీశ్వరి, వాసు, మహేష్, శేఖర్,వినోద్, రాంబ్రహం పాల్గొని పటేల్ చిత్ర పటానికి పూవులతో నివాళు అర్పించారు.

# ఇందిర గాంధీ సేవలు మరువేనివి

● టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్ ● పెద్దేముల్‌లో ఘనంగా స్వర్గీయ ఇందిర గాంధీ వర్ధంతి



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 31)ః** స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిర గాంధీ సేవలు మరువలేనివని టీపీసీసీ మైనార్టీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ యండి. రియాజ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిర గాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అన్ని విధాల వసతులు అందుతా యన్నారు. స్వర్గీయ మాజీ ప్రధాన్ని ఇందిరమ్మ సేవలు నేటికి మరువలేని వన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు మూడు ఎకరాల భూమి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు గుర్తు కొస్తాయ న్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంతురెడ్డి ప్రభుత్వంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత కరెంట్, గృహలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పోదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కోత్త రేషన్ కార్డులతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పేరు గాంచిన కోటపల్లి ప్రాజెక్టు మరమ్మత్తుకు నిధులు, తాండూరు నియోజక వర్గంలో తాండూరు-హైద్రాబాద్, తాండూర్- సంగారెడ్డి, తాండూరు-జహిరాబాద్ రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజురు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంద న్నారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పల్లెలు అభివృద్ధి చెందటం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాన్ని ఇందిర గాంధీ వర్ధంతి కార్యక్రమాలు వచ్చె ఏడాది ప్రతి గ్రామంలో జరుపుకునేల కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు దాసరి నర్సిములు, మండల బీసీ సెల్ కార్యదర్శి వడ్ల ఆనందం, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ డైరక్టర్ ఎగ్బాల్, మాజీ మండల యూత్ ప్రసిడెంట్ గోపాల్, మాజీ వార్డు సభ్యులు బ్యాగరి మల్లెశం, యండి. నహీమ్, బ్యాగరి మల్లప్ప, ఇండిరమ్మ కమిటి సభ్యులు సయ్యద్ షబీర్, బోయిని ఆంజి, సవారీ మల్లప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్య సిబ్బంది నియామకాలు : డీఎం హెచ్వో ఉమా గౌరి

● మేడ్చల్ జిల్లాలో దరఖాస్తులు ఆహ్వానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 31):** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ హోదాల్లో ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతోంది. ఇందుకు సంబంధించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయం శుక్రవారం నియామక ప్రకటన విడుదల చేసింది.హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల భర్తీ కింది ప్రాధాన్యత క్రమంలో జరుగనుంది. మొదటగా డాక్టర్ (ఎంబీబీఎస్/ఆయుష్ ఎంబీబీఎస్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. తరువాత స్టాఫ్ నర్సులు (బీ.ఎస్సీ నర్సింగ్) 2020 విద్యా సంవత్సరానికి తర్వాత పట్టా పొందినవారు. అలాగే 2020 కంటే ముందు బీ.ఎస్సీ(నర్సింగ్/జీఎన్ఎం పూర్తిచేసిన అభ్యర్థులు కమ్యూనిటీ హెల్త్ (CPCH)లో 6 నెలల బ్రిడ్జ్ ప్రోగ్రామ్ పూర్తి చేసి ఉండాలి. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మెడికల్ ఆఫీసర్ హోదాలో మూడు పోస్టులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత ప్రమాణాలు పూర్తిచేసిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు పత్రం జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in ద్వారా నవంబర్ 1 నుండి నవంబర్ 3 వరకు సాయంత్రం 5 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తును సక్రమంగా పూరించి, అవసరమైన ధృవపత్రాల ప్రతులు, రూ.500/- విలువైన డిమాండ్ డ్రాఫ్ట్ (District Medical & Health Officer, Medchal-Malkajgiri District పేరిట) జతచేసి సమర్పించాలి. దరఖాస్తులు జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడం, ప్రజలకు సమర్థవంతమైన వైద్య సదుపాయాలు అందించడం లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సూచించిన గడువులోపే దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు.



# పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఏ. నాగేంద్రప్పకి వీడ్కోలు కార్యక్రమం



వీడ్కోలు ఽకార్యక్రమంలో పాల్గొని జ్ఞాపికను అందజేస్తున్న ఎస్పి నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)ః** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖలో పోలీస్ కాన్స్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌గా విశేష సేవలు అందించిన నాగేంద్రప్ప సుదీర్ఘ సేవ తర్వాత నేడు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనకు వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి హాజరై, నాగేంద్రప్పకి శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ... సుమారు 40 సంవత్సరాల, 07 నెలల, 21 రోజుల పాటు నిబద్ధతతో, క్రమశిక్షణతో పోలీస్ శాఖకు ఆయన అందించిన నిస్వార్థ సేవలను కొనియాడారు. నాగేంద్రప్ప గారు 1985 మార్చి 6న సర్వీసులోకి ప్రవేశించి, తన విధులను ఎల్లప్పుడూ అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించారని ప్రశంసించారు. నాగేంద్రప్ప గారి భవిష్యత్తు జీవితం ఆయు రారోగ్యాలతో, అపారమైన ఆనందంతో, కుటుంబ సభ్యుల మధ్య సంతోషం గా గడపాలని ఎస్పీ కె. నారాయణ రెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాగేంద్రప్ప కూడా పోలీసు శాఖ మరియు అధికారులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, ఎఓ ఖాజామోహొద్దీన్, ఎఆర్ డిఎస్పి వీరేష్ పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

● ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ

● కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)ః** దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజను నిర్వహించారు. ఇల్లు లబ్ధిదారుడు కారుకొండ బాలమణి / గోపాల్ లబ్ధిదారుడు వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నామని తెలియజశారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఈ భూమి పూజ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్, కారుకొండ చంద్రకాంత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొత్తపేట రాఘవేందర్, లక్ష్మణ్, దిసంపల్లి కనకయ్య, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లబాయ్ పటేల్ సేవలు అమోఘం దోమ ఎస్ఐ వసంత్ జాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)ః** నిజాంల నుంచి హైదరాబాద్ ను విముక్తి కల్పించడంతో పాటు భారత దేశం యూనిట్‌గా కలిపేందుకు తీవ్ర కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్ల బాయ్ పటేల్ సేవలు అమోఘం అని దోమ ఎస్ఐ సంతోష్ జాదవ్ దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి అన్నారు. వల్ల బాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా దోమ నుండి తిమ్మాయ్ పల్లి వరకు రన్ ఫర్ వెయిట్ కార్యక్రమం చేయించారు.

సూర్య
www.suryaa.com
6
శనివారం
1 నవంబర్

## యువత ఒక లక్ష్యం దిశగా పయనించాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31): యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, సంఘ సేవకులు పాపిశెట్టి రాము అన్నారు. టి ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో ఈ నెల 12న పట్టణంలో నిర్వహించనున్న డ్రగ్స్ వద్దు మన భవిష్యత్తు ముద్దు అనే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నిర్వాహకులతో కలిసి శనివారం పాపిశెట్టి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత తాము అనుకున్న లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా పయనించి గమ్యం చేరుకోవాలని ఆయన సూచించారు. కొంతమంది యువకులు ,విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థులు, యువత తరలిరావాలా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గుమ్మకొండ రాజు, యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభుశంకర్, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ మిసాల చిక్కి ( బాల వర్షిత్), బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు వస్పుల సురేష్, మిసాల గోపాల్, వస్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఏసీపి జానకి రెడ్డి

### బాలాపూర్, పహాడీ షరీఫ్ పోలీసుల ఆధ్వర్యంలో ఏక్తా దివస్ రన్ ఫర్ యూనిటీ









జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):ఉక్కు మనిషిగా పేరుగాంచిన దేశ తొలి ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని మహేశ్వరం ఏసీపి ఎస్.జానకి రెడ్డి అన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ, 2కే రన్ కార్యక్రమాన్ని మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 400 మంది పోలీసులు, స్థానిక యువకులతో మల్లాపూర్ వైఎఆర్ కన్వెన్షన్ నుంచి ఏఆర్ సిఐ వరకు, తిరిగి మల్లాపూర్ వైఎఆర్ కన్వెన్షన్ వరకు రన్ ఫర్ యూనిటీ 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించి,ఉత్సాహంగా డ్యాన్స్ చేసి సందడి చేశారు. అనంతరం ఎసిపి జానకి రెడ్డి మాట్లాడుతూ. సర్దార్ వల్లభాయ్ పటేల్ తో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వతంత్రం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాట పటిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం జరిగిందన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కు మనిషిగా పేరుగాంచిన, దేశ తొలి ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూడగలుగుతున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్, పహాడీ షరీఫ్ ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### పీఏసీఎస్ పీఐసీ చైర్మన్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి



కందుకూరు,మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 31): మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని పీఏసీఎస్ పీఐసీ చైర్మన్ సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం ఇంచార్జీ కెఎల్‌ఆర్ కృషితో "ఇందిర మహిళా శక్తి-రేవంతన్న భరోసా" పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 38 కుట్టుమిషన్లు అందించారు. మిగతా వారికి త్వరలో అందిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, ఇందిరమ్మకమిటీ కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్, సింగిల్ విండో డైరెక్టర్ పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సులేమాన్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు యుగేదర్ గౌడ్, ప్రశాంత్‌కుమార్, నాయకులు జి.సుధాకర్ రెడ్డి, రామ్‌రెడ్డి, మొయిన్, శేఖర్, మహేందర్, సయ్యద్ అజీజ్, గాదే కుమార్,నర్సింహ, కె.మహేష్, అజారుద్దీన్, మొహినుద్దీన్, మున్వర్, కాజాపాషా,అలీ, హనిఫ్,అజ్జు, ఖాజా, లబ్దిదారులు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

### ★సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 31): ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దెబ్బడగూడలో సీపీఎం పార్టీ గ్రామశాఖ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బాల్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామంలో స్మశానవాటిక, గుంతల రోడ్ల సమస్యలు, భారీ వర్షాలతో రైతులకు పంట నష్ట పరిహారం పై ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కార్యకర్తలకు సూచించారు.సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందిస్తూ, అవసరమైతే ధ ర్నాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు రాజశేఖర్, చందు, సాతిరి కృష్ణ, సాతిరి సుధాకర్, బర్కం ప్రభాకర్, మండల రాములు, రావిచెట్టు నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాంపూర్‌లో ఏర్పాటు చేయాలి

### పరిసర గ్రామాల రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు : బిఆర్ఎస్ యువ నాయకులు శ్రీశైలం యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): ప్రతి యేటా వరి, మొక్కజొన్న సీజన్ ప్రారంభంలో గతంలో రాంపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం ఏంటని బిఆర్ఎస్ నాయకులు శ్రీశైలంయాదవ్ మండిపడ్డారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ యువ నాయకులు, రాంపూర్ గ్రామ శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయం మాజీ చెర్మన్ శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందనీ ఆయన అన్నారు. మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో ప్రతి ఏటా మాదిరిగా వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా వ్యవసాయ అధికారులు జ్యాప్యం చేయడ జరుగుందన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి రాంపూర్ గ్రామంలో కొనుగొలు కేంద్రాన్ని ప్రారంభించేలా చూడాలన్నారు. రాంపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తే రాంపూర్ గ్రామంతో పాటు జంగారెడ్డి పల్లి, మెదక్ పల్లి, చంద్రధన పరిసర గ్రామాలకు అనుకూలంగా ఉంటుందని, వెంటనే రాంపూర్ గ్రామంలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు అయినప్పటికీ రాంపూర్‌లో ఏర్పాటు చేయకపోవడంపై బిఆర్ఎస్ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం రాంపూర్‌లో ఏర్పాటు చేస్తే రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర వద్ద విక్రయించడానికి అవకాశం లభిస్తుందన్నారు. రాంపూర్ గ్రామంలో కొనుగొలు కేంద్రం ఏర్పాటు చేయని యెడల రైతుల కోసం రైతుల పక్షాన పోరాడుతామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికెల యాదయ్య, బిఆర్‌యస్ యువ నాయకులు చిలకం శేఖర్ ముదిరాజ్, రొయ్యల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె రాములు గౌడ్



కొందుర్గ్గు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి లబ్దిదారురాలు తంగెళ్లపల్లి లావణ్య ఇంటి స్లాబ్ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ కొందుర్గు మండల కేంద్రానికి మొత్తం 67 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 37 ఇండ్లు రూఫ్ లేవల్ వరకు పూర్తి అయ్యాయని, మరో 17 ఇండ్లు స్లాబ్ వరకు పూర్తి అయ్యాయని తెలిపారు. లబ్దిదారుల ఖాతాల్లో వెంట వెంటనే డబ్బులు జమ అవుతున్నాయని, అందువల్ల లబ్దిదారులు త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని కోరారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరంగా మారాయని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదోడి సొంటింటి కల నిజమౌతుందని అన్నారు. మండల కేంద్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేఖ, శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, ఎం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తిని చాటిన ధీరురాలు ఇందిరా గాంధీ : మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ




ఆమనగల్లు మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) : భారత దేశ మాజీ ప్రధానమంత్రి మొట్టమొదటి మహిళా ప్రధానిగా మహిళా శక్తిని చాటిన దీరురాలు స్వర్గీయ ఇందిరాగాంధీ అని మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ అన్నారు. శనివారం ఇందిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలను పట్టణ కేంద్రంలోని హైదరాబాద్, శ్రీశైలం ప్రధాన రహదారి పక్కన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అసమానతల్ని తగ్గించి దేశంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దార్శనికురాలు భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ అని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా దేశ ప్రధానిగా ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మానయ్య, జగన్, ఖాదర్ ఖాద్రి, కాలే మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్, సురేష్ , అలీమ్, సురేష్ నాయక్, వెంకటేశ్, నాజర్, శేఖర్, కుమార్ గౌడ్, షాబుద్దీన్ పత్య తదితరులు పాల్గొన్నారు.

# సదరం-యు.డి.ఐ.డి క్యాంపులు నవంబర్‌లో ప్రారంభం

● మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 770 స్లాట్లు

● ప్రతి దివ్యాంగుడు సద్వినియోగం చేసుకోవాలి

: డిఆర్డీఏ సాంబ శివరావు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 31):**
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో దివ్యాంగుల సదరం-యు.డి.ఐ.డి పరీక్షలు నవంబర్ నెలలో ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు మెడికల్ బోర్డు ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాంబశివరావు తెలిపారు.

గ్రామీణాభివృద్ధి అధికారులు పేర్కొన్న వివరాల ప్రకారం, నవంబర్ 4వ తేదీ నుండి 29వ తేదీ వరకు మొత్తం తొమ్మిది రోజుల్లో ఈ క్యాంపులు జరగనున్నాయి. ప్రతి తేదీకి నిర్దిష్టమైన వైకల్యాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ క్యాంపుల ద్వారా మొత్తం 770 స్లాట్లు కేటాయించబడ్డాయి.

నవంబర్ 4న చెవులు వినికిడి లోపం ఉన్నవారికి 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 6న శారీరక వైకల్యం ఉన్నవారికి 100 స్లాట్లు, చూపు లోపం ఉన్నవారికి 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 11న చెవులు వినికిడి లోపం ఉన్నవారికి 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 13న శారీరక వైకల్యం ఉన్నవారికి 100, చూపు లోపం ఉన్నవారికి 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 15న మానసిక వికలాంగత్వం ఉన్నవారికి 50 స్లాట్లు, మానసిక వ్యాధి ఉన్నవారికి 10 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 18న చెవులు వినికిడి లోపం ఉన్నవారికి 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 25న చెవులు వినికిడి లోపం ఉన్నవారికి మరో 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 27న శారీరక వైకల్యం ఉన్నవారికి 100, చూపు లోపం ఉన్నవారికి 50 స్లాట్లు కేటాయించారు.
నవంబర్ 29న మానసిక వికలాంగత్వం ఉన్నవారికి 50, మానసిక వ్యాధి ఉన్నవారికి 10 స్లాట్లు కేటాయించబడ్డాయి.

క్యాంపులకు హాజరయ్యే ప్రతి దివ్యాంగుడు తమతో పాటు మీ సేవ (%వీవమావఝు%) ద్వారా బుక్ చేసిన సదరం%-%యు.డి.ఐ.డి రశీదు, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో, అలాగే తాజా మెడికల్ రిపోర్టులు తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు.

వైకల్యాల రకానికి అనుగుణంగా ప్రత్యేక వైద్య రిపోర్టులు అవసరమని తెలిపారు.
శారీరక వైకల్యం ఉన్నవారు గాంధీ లేదా ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రి నుండి రిపోర్టులు తెచ్చుకోవాలి.

మానసిక వికలాంగత్వం మరియు మానసిక వ్యాధి ఉన్నవారు ఎర్రగడ్డలోని జాతీయ మానసిక వికలాంగుల సంస్థ (%చీ×వీ౧%) నుండి మానసిక సామర్థ్య స్థాయి రిపోర్టు (%×ఁ%) తీసుకురావాలి.

చెవులు వినికిడి లోపం ఉన్నవారు కోటి లోని చెవి, ముక్కు, గొంతు విభాగం (%జుచీ%) లేదా జాతీయ చెవివినికిడి లోప సంస్థ (%చీ×౧౧%) నుండి మెదడు స్పందన వినికిడి పరీక్ష రిపోర్టు (%దీజు=ూ%) తప్పనిసరిగా తీసుకురావాలి.

చూపు లోపం ఉన్నవారు సరోజినీ దేవి కంటి ఆసుపత్రి నుండి కంటి పరీక్ష రిపోర్టులు తెచ్చుకోవాలని సూచించారు.

సంబంధిత అభ్యర్థులు తమ క్యాంపు తేదీకి ఉదయం 9 గంటలకు మల్కాజ్‌గిరి ప్రభుత్వ ఆసుపత్రికి హాజరుకావాలని అధికారులు సూచించారు. అవసరమైన పత్రాలు లేదా రిపోర్టులు పూర్తి లేకపోతే పరీక్షలు నిర్వహించబడవని స్పష్టం చేశారు. సదరం%-%యు.డి.ఐ.డి క్యాంపులు దివ్యాంగులకు సౌకర్యవంతంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ –
"ప్రతి దివ్యాంగుడు తనకు సంబంధించిన పత్రాలు, రిపోర్టులు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సదరం%-%యు.డి.ఐ.డి క్యాంపులు దివ్యాంగులకు గుర్తింపు, సర్టిఫికేట్‌లు పొందే అద్భుత అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు.

# ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

## మామిండ్ల ముత్యాలు యాదవ్




**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 31):**
ఇందిరాగాంధీ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, రూపాయి మూల్యాంకణం, రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ అన్నారు. శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘట్‌కేసర్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఘట్‌కేసర్ ఎఫ్ఎస్ సిఎస్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకూరి మచ్చేందర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మామిండ్ల ముత్యాలు యాదవ్ మాట్లాడుతూ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటారని కొనియాడారు. ఆమె స్ఫూర్తి తో ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి అండగా కాంగ్రెస్

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)**
కార్యకర్తల కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందనీ మార్కెట్ కమిటీ చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్‌లో పార్టీ సీనియర్ కార్యకర్త దాసరి చెన్నయ్య అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం రూ.5500 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణయ్య, బాలకృష్ణ, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తప్పనిసరి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)**
నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తప్పనిసరి అని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం శుక్రవారం రూ.11వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అరికట్ట వచ్చిన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌లో జరిగిన వివిధ శుభ కార్యల్లో పాల్గొన్న మహేందర్ రెడ్డి...

## నూతన వదు వరులను ఆశీర్వాదించిన పట్నం



**తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):**
తాండూరు టౌన్‌తో పాటు నియోజకవర్గంలోని వివిధ చోట్ల శుక్రవారం నాడు జరిగిన వివాహ వేడుకలల్లో ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు తదితరులతో కలిసి మహేందర్ రెడ్డి పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వాదించారు. ముందుగా బషీరాబాద్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని తాండూరు టౌన్‌లోని వీర శైవ పంక్షన్ హల్, ఏ ఆర్ గార్డెన్, మెట్రోతో పాటు పట్టణ సమీపంలోని జీపిఆర్ గార్డెన్‌లో జరిగిన పెండ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలల నిర్వాహకులను చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి ఎంతో అప్యాయంగా పలుకరించారు.వివిధ పెండ్లి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణం పురుషోత్తం రావు, పి. లక్ష్మా రెడ్డి, అజయ్ ప్రసాద్, సుధాకర్ రెడ్డి, బీదర్ రాజ శేఖర్, మైపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు, అబ్దుల్ ఖావి, రఘు, సిద్దు. తదితరులు పాల్గొన్నారు.

# సక్సెస్ 2కె రన్

## కీసర సిఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏకతా దివాన్




**కీసర, మెజర్ న్యూస్,(అక్టోబర్ 31):**
ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పురస్కరించుకొని రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో (ఏకతా దివస్) సక్సస్ అయ్యింది. కీసర సిఐ అర్కపల్లి ఆంజనేయులు, ఎస్సైల బృందం కుందనపల్లి రోటరీ నుండి రాంపల్లి దాయర వరకు సర్వీస్ రోడ్‌లో శుక్రవారం 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కీసర సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను ప్రజలలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎస్.ఐలు నాగరాజ్, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, హరి ప్రసాద్, పోలీస్ సిబ్బంది, గౌతమి డిఫెన్స్ అకాడమీ సిబ్బంది మరియు విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

## డీఎంహెచ్‌వో అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫియోద్దీన్


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో ఏవో మహమ్మద్ శఫియోద్దీన్

రంగారెడ్డి/శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) : వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని డీఎంహెచ్‌వో అడ్మినిస్ట్రేషన్ అధికారి మహమ్మద్ శఫియోద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన శంకర్‌పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని వైద్య సిబ్బంది పనితీరు, హాజరు పట్టిక, ఔట్ పేషెంట్, ఇన్ పేషెట్, ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, పీహెచ్‌సీలో జూనియర్ అసిస్టెంట్ నికిల్ పనితీరు బాగాలేని, విధులకు గైర్హాజరవుతున్నట్లు, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు.. ఇటీవలే అతనిపై డీఎంహెచ్‌వోకు వైద్య సిబ్బంది ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి ఆదేశాల మేరకు శంకర్‌పల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసి వైద్య సిబ్బందితో పాటు జూనియర్ అసిస్టెంట్ నికిల్‌ను విచారించినట్లు తెలిపారు. తనతో పాటు డీఎంహెచ్‌వో సీనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జున్ పీహెచ్‌సీని సందర్శించినట్లు తెలిపారు. విచారించిన నివేదికను జిల్లా వైద్యాధికారికి నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో ఈటల రాజేందర్

## మునీరాబాద్‌లో బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు



మేడ్చల్,మేజర్ న్యూస్, (అక్టోబర్, 31):గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మునీరాబాద్ వార్డు కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను శుక్రవారం బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ,.. "సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలు ఎనలేనివి. భారతదేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర అపారమైనది," అని పేర్కొన్నారు. దేశ విభజన వంటి అత్యంత క్లిష్ట సమయంలో కూడా పటేల్ గారు తన చిత్తశుద్ధి, ధైర్యం, దూరదృష్టితో 565 స్వతంత్ర సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతాన్ని సాకారం చేసిన నాయకుడు అని ఆయన స్మరించారు. 1948లో జరిగిన 'పోలో ఆపరేషన్' ద్వారా నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికేలా, తెలంగాణ విముక్తి సాధించడంలో సర్దార్ పటేల్ తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రలో చిరస్మరణీయమైందని రాజేందర్ అన్నారు. ఆయన నాయకత్వం, దేశభక్తి, కర్తవ్యనిబద్ధత నేటి యువతకు ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి శైలజ హరినాథ్, వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, జగన్ గౌడ్, మాజీ సర్పంచ్ మురళి గుప్తా, మాజీ సర్పంచ్ గణేష్, దేవరయంజాల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పా-మన్నెగూడ రహదారికి లైన్ క్లియర్

- కేసు ఉపసంహరించుకున్న పర్యావరణ ప్రేమికులు
- ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31)ః అప్పా జంక్షన్-మన్నెగూడ నాలుగులైన్ల రహదారి నిర్మాణానికి లైన్ క్లియర్ అయ్యిందని, పర్యావరణ ప్రేమికులు ఎన్‌జిటిలో వేసిన కేసును ఉపసంహరించుకున్నారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... అప్పా జంక్షన్-మన్నెగూడ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు సీఎం దృష్టికి తీసుకెళ్లాడం జరిగిందని, ఆలూర్ ఘటన, తదితర రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 400మంది వరకు చనిపోయారని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించడం జరిగిందన్నారు.పర్యావరణ ప్రేమికుడు తేజ బాలంత్రపు చెన్నై గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసు వేసిన విషయం తెలిసిందేనని, ప్రభుత్వం తరపున రోడ్డు నిర్మాణం కోసం ప్లాన్ ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 920చెట్లు ఉండగా రోడ్డుకు 135చెట్లు అడ్డుగా వస్తున్నాయని పర్యావరణ ప్రేమికులకు తెల్పడం జరిగిందన్నారు. చెట్లను మరో చోట పెడుతామని చెప్పడంతో కేసును ఉపసంహరించుకున్నారన్నారు. కేసు ఉపసంహరించుకున్న విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే పనులు ప్రారంభించాలని చెప్పడం జరిగిందన్నారు. నిర్విరామంగా రోడ్డు పనులు జరుగుతాయని, కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డితో కూడా మాట్లాడడం జరిగిందన్నారు. అప్పా జంక్షన్-మన్నెగూడ వరకు రోడ్డు పూర్తయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.అదేవిధంగా మన్నెగూడ నుంచి రావులపల్లి వరకు నాలుగులైన్ల మంజూరు కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. 3దశల్లో తెలంగాణవ్యాప్తంగా ప్రతి గ్రామానికి, ప్రతి తండాకు బీటీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో రోడ్లన్ని బాగు చేయడమే లక్ష్యమన్నారు. ఈసమావేశంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, జనార్ధన్‌రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మైనార్టీ నాయకులు ఖదీర్, బుర్ల మహేష్, తాజోద్దీన్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్‌తో నిరుపేదలకు ఆపన్నహస్తం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## - లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 30): ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆపన్నహస్తం అందజేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండలంలోని గ్రామాలకు చెందిన లబ్దిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుందని, ఆర్థిక స్థోమత లేని పేద ప్రజలకు ఎల్లవేళలా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా చేయూతనిస్తామని ఆయన స్పష్టం చేశారు. మండలానికి చెందిన 25 మందికి 9 లక్షల 62 వేల రూపాయల చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, కాంగ్రెస్



నాయకులు శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, సురేష్‌రెడ్డి, శివయ్య, కరుణాకర్‌రెడ్డి, కృష్ణయ్య, రావుల పెంటయ్య, నారాయణనాయక్, నాగేష్, మల్లయ్య, భాస్కర్‌రెడ్డిలతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన డాక్టర్స్ కాలనీ పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసిన హైడ్రా



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 31):చౌదరిగూడ లోని డాక్టర్స్ కాలనీలో గల ఆక్రమణకు గురైన 4000 చదరపు గజాల పార్కు స్థలాన్నిహైడ్రాధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు.లేఅవుట్ లోని ఈ పార్కు స్థలాన్ని మంజిత్, రాజేష్ లు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించడంతో కాలనీవాసులు హైడ్రాధికారులకు ఫిర్యాదు చేశారు. రికార్డులను పరిశీలించిన హైడ్రాధికారులు పార్కు స్థలంగా నిర్ధారించి ఫెన్సింగ్ వేశారు. హైడ్రాధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రైవేట్ ఉద్యోగిని మృతి

## కండ్లకోయ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 31):మేడ్చల్ మండలంలోని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కండ్లకోయ వార్డు కార్యాలయం సమీపంలోని జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. కండ్లకోయ చౌరస్తా వద్ద వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దాంతో వెనుక సీటులో కూర్చున్న మహిళ రోడ్డుపై పడిపోగా, బస్సు వెనుక చక్రాలు ఆమెపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.మరణించిన మహిళను కీర్తనగా గుర్తించారు. ఆమె మేడ్చల్ మండలం గిర్మాపూర్ గ్రామానికి చెందినది. స్థానిక కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ అక్రమ కేసులకు భయపడం...

## బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన గాడికి వదిలి అక్రమ కేసులు పెడుతుందని మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై సిబిఐ విచారణ ఆదేశించడంతో ఇందుకు నిరసనగా వికారాబాద్ లో ఆందోళన చేయబడిన సందర్భంగా కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసు పెట్టడం జరిగింది. అందులో భాగంగానే ఇవాళ వికారాబాద్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టిన అన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతుంటామని తెలిపారు.

# సేవ స్ఫూర్తికి సత్కారం

- రహ్మాత్ అలీకి కలెక్టరేట్‌లో ఘన వీడ్కోలు
- డిపిఆర్ఓ స్వర్ణలత ఆధ్వర్యంలో స్నేహభావం, స్మృతులతో నిండిన కార్యక్రమం
- "విధి నా పూజ.. సేవ నా గౌరవం"
- భావోద్వేగంగా స్పందించిన రహ్మాత్ అలీ





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్,31):**

జిల్లా సమాచార అండ్ ప్రజా సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రికార్డు అసిస్టెంట్ షేక్ రహ్మాత్ అలీ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి డిపిఆర్ఓ స్వర్ణలత అధ్యక్షత వహించగా, డిప్యూటీ ఈఐఇ నాగాంజలి, శాఖ సిబ్బంది, పాత్రికేయులు, రహ్మాత్ అలీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిపిఆర్వో స్వర్ణలత మాట్లాడుతూ,.. "రహ్మాత్ అలీ నిబద్ధత, క్రమశిక్షణ, విధి పట్ల సమర్పణతో సమాచార శాఖలో సేవలందించారు. ఆయన కృషి శాఖ గౌరవాన్ని పెంచింది. రికార్డుల నిర్వహణలో చూపిన శ్రద్ధ, పద్ధతి అందరికీ ఆదర్శం. ప్రభుత్వ యంత్రాంగంలో ఇలాంటి నిబద్ధత కలిగిన ఉద్యోగులు నిజమైన బలమైన స్థంభాలు" అని ప్రశంసించారు.

డిప్యూటీ ఈఐఇ నాగాంజలి మాట్లాడుతూ,.. "రహ్మాత్ అలీ వ్యక్తిత్వం సహనం, క్రమం, నిబద్ధతకు ప్రతీక. ఆయనతో కలిసి పనిచేయడం ఒక గొప్ప అనుభవం" అని పేర్కొన్నారు.

భావోద్వేగంగా స్పందించిన షేక్ రహ్మాత్ అలీ మాట్లాడుతూ %-% "ఐ అండ్ పిఆర్" శాఖలో పనిచేయడం నా జీవితంలో అత్యంత గౌరవప్రదమైన విషయం. అనేక జిల్లాల్లో సేవలందించే అవకాశం లభించడం నా అదృష్టం. విధి నా పూజ%ొ% సేవ నా గౌరవం" అని హృదయపూర్వకంగా అన్నారు.

తరువాత సహచరులు రహ్మాత్ అలీకి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన సత్కారం అందించారు. వేదికపై సహచరులు, మిత్రులు ఆయనతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా దేవత సుధాకర్ గజల్ ఆలాపన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

సమాచార శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, పాత్రికేయులు, రహ్మాత్ అలీ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమం స్నేహభావం, అనుబంధం, కృతజ్ఞతలతో నిండిపోయింది. రహ్మాత్ అలీ సేవా గాధను స్మరించుకుంటూ కార్యక్రమ వేదిక చప్పట్లతో మార్మోగింది.

# కల్లెక్టర్‌తో మాట్లాడి సాతప్ప కుటుంబాన్ని న్యాయం చేస్తాం

- విధి కుక్కల దాడిలో 55 మేకలు మృతి చెందడం బాధకరం
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



పెద్దేముల్ మండల కందనెల్లిలో కుక్కల దాడిల్లో మేకలు నష్టపోయిన బాదితులతో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 31)ః పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం ఒగు సాతప్పకు చెందిన 55 మేకలు విధి కుక్కల దాడిలో మృతి చెందిన విషయం తెలియడంతో శుక్రవారం ఎమ్మెల్సీ పట్నం మహేదర్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరమార్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎంత నష్టం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ప్రభుత్వం నుండి సహాయం అందచేస్తామని భరోసా ఇచ్చారు. ఇప్పటికైన విధి కుక్కలపై భద్రంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. విధి కుక్కల విషయంలో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానన్నారు. తమకు అండగా ఉంటానన్నారు. గొర్రెల కాపరుల యజమానులకు భరోసా ఇచ్చారు. వారితో పాటు సీనియర్ నాయకులు కరుణం పురుషోత్తమరావు, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, అంపల్లి రాజేందర్, రాఘవేందర్‌రెడ్డి, మల్లప్ప, శాంత్‌కుమార్, వాజిద్‌మియా, కురువ వెంకటప్ప,ఆశప్ప,సంజీవ్, రఘు,సిద్దుతో పాటు తదితరులు పాల్గోన్నారు.

# మెడికల్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

- మూడు ఎం.ఓలు
- ఎనిమిది ఎం.ఎల్.హెచ్.పి పోస్టులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(అక్టోబర్, 31):**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యు.పి.హెచ్.సీ) మరియు హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ (ఎం.ఓ) మూడు (3), మధ్యస్థ స్థాయి హెల్త్ ప్రొవైడర్ (ఎం.ఎల్.హెచ్.పి) ఎనిమిది (8) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి ప్రకటించారు.

శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె తెలిపిన వివరాల ప్రకారం , యు.పి.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్ పోస్టులకు ఎం.బి.బి.ఎస్ లేదా ఆయుష్ డిగ్రీ కలిగిన అభ్యర్థులు అర్హులు కాగా, ఎం.బి.బి.ఎస్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

అలాగే, ఎం.ఎల్.హెచ్.పి పోస్టులకు బి.ఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన స్టాఫ్ నర్సులు (2020 విద్యా సంవత్సరానంతరం పట్టా పొందిన వారు) లేదా 2020కు ముందు బి.ఎస్సీ నర్సింగ్/జీ.ఎన్.ఎం పూర్తిచేసి కమ్యూనిటీ హెల్త్‌లో ఆరు నెలల బ్రిడ్జ ప్రోగ్రామ్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దరఖాస్తు పత్రాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in నుండి నవంబర్ 1 నుంచి 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తు పత్రాన్ని పూరించి, అవసరమైన ధృవపత్రాల ప్రతులు, రూ.500 విలువైన డిమాండ్ డ్రాఫ్ట్ జతచేసి జిల్లా కలెక్టరేట్‌లోని డి.ఎం అండ్ హెచ్.ఓ కార్యాలయం లో సమర్పించాలని సూచించారు.



# దేశ ఐక్యతకు పటేల్ స్ఫూర్తి

- ఏక్తా దివాస్ రన్‌కు విశేష స్పందన
- ఐక్యత కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి: డీసీపీ కోటి రెడ్డి




**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 31):**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం (ఏక్తా దివాస్) సందర్భంగా మేడ్చల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు, యువత, పోలీసులు విశేషంగా స్పందించారు. మేడ్చల్ అయోధ్య చౌరస్తా నుంచి మేడ్చల్ పట్టణం వరకు రన్ నిర్వహించారు. డీసీపీ కోటి రెడ్డి జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల దినోత్సవాలు నిర్వహించామని, అదే భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా జరుపుకున్నామని తెలిపారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని, ఆయన స్ఫూర్తి దేశ ఐక్యతకు చిహ్నమని డీసీపీ కోటి రెడ్డి పేర్కొన్నారు. జాతి సమైక్యత కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శంకర్ రెడ్డి, మేడ్చల్, పేట్ బషీరాబాద్, దుండిగల్, సూరారం పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గోన్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 31)ః పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామానికి చెందిన గంగసారం మైపాల్‌రెడ్డి కుమారుడు వెంకటరమణరెడ్డి , డీసీసీబీ మాజీ చైర్మన్ రుద్రారం లక్ష్మారెడ్డి గారి బావమరిది కోటం సధానంద్‌రెడ్డి కుతురు సాయి ప్రయాంకరెడ్డి వివాహం పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామ శివారుల్లోని గోదాల ప్రతాఫ్‌రెడ్డి (జీపీఆర్) గార్డన్‌లో శుక్రవారం వివాహం జరిగింది. అట్టి వివాహ కార్యక్రమం లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు విఠల్‌రెడ్డిలు హజరై వదు వరులను ఆశిర్వదించారు. వారితో పాటు రాష్ట్ర నాయకులు కరుణం పురుషోత్తమరావు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, సాయిపూర్ నర్సిములు, వెంకటరెడ్డి, చిట్టపు రఘువేందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, చందర్ ముదిరాజ్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.





## ధ్వజారోహణతో అనంతగిరి జాతర ప్రారంభం

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31)ః శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అనంతగిరి కార్తిక మాసం పెద్ద జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ ఈఓ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమము వ్యవస్థాపక ధర్మకర్త పద్మనాభం, అర్చకులు శేషగిరి చార్యులు తదితరులు ఉన్నారు.



సూర్య
10
శనివారం
1 నవంబర్



# పల్లె ప్రకృతి వనాలు మందు బాబులకు అడ్డాలా?



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) : పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీ పల్లె ప్రకృతి వనంలో మందు, చిందుల వ్యవహారం నడుస్తుంది అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుంది అందుకు సంబంధిత అధికారులు స్పందించి దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పీపీవీలో మందు, చిందుల అడ్డాగా మారకుండా చూడగలని అవసరం అనుకుంటే పోలీస్ శాఖ అధికారుల సహాయంతో మందుబాబుల అడ్డాను నివారించే ప్రయత్నం చేయగలరని పెద్ద షాపూర్ తాండ మాజీ సర్పంచ్ నీలరాము నాయక్ తెలిపారు.

# భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): భారత తొలి మహిళా ప్రధాని దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మాడ్గుల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అప్పారెడ్డిపల్లి రహదారి పక్కన ఉన్న దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బావండ్లపల్లి నర్సింహ్మా, పులికంటి మైసయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా హైద్రాబాద్‌లో మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డిల ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అమలు చేసిన సంక్షేమ పథకాలను విజయడైరీ చైర్మన్ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కొండల్‌రెడ్డిలు వివరించారు. ఈయాచోట్ల నిర్వహించిన కార్యక్రమాలలో ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): మాడ్గుల మండలం కలకొండ గ్రామ కనకదుర్గా ఆలయ పూజారీ సోదరుడు సిద్ధాంతి రామకృష్ణశర్మ, శ్రీదేవి దంపతుల కుమారుడు క్రిష్ణహితేష్ వివాహం క్రితికతో శుక్రవారం శంషాబాద్, పెద్దషాపూర్‌లోని సెరెన్ రిసార్ట్‌లో ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి తనతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి తదితరులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన జింకల వెంకటమ్మ, సాలయ్య దంపతుల కుమార్తె వివాహం మదునాపురం గేట్ సమీపంలోని వైఎంఎస్ ఫంక్షన్‌హాల్లో ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి తనతో పాటు కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి తెలిపారు.



# స్వార్ధచింతన లేని సేవలకు కేరాఫ్ గా డాక్టర్ ఉప్పల అఖిల్

## డాక్టర్ ఉప్పల అఖిల్ జన్మదిన వేడుకల్లో కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): స్వార్ధచింతన లేని సేవలకు కేరాఫ్‌గా డాక్టర్ ఉప్పల అఖిల్ గుర్తింపు పొందినట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్‌గా, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేతగా ఉప్పల వెంకటేష్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల స్పూర్తితో ఆయన తనయుడు డాక్టర్ ఉప్పల అఖిల్ పేదలకు అండగా వుంటూ సేవాధృక్ఛధాన్ని చాటుకుంటున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి వివరించారు. ఈమేరకు కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్త, బిఆర్ఎస్ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వాలీంటర్లతో కలిసి డాక్టర్ అఖిల్ పుట్టినరోజు వేడుకలను మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అఖిల్‌ను లక్ష్మి నర్సింహ్మారెడ్డి, నాయకులు శాలువాలతో సత్కరించి ఆయన పుట్టినరోజు కేక్‌ను కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు బి. రామకృష్ణ గుప్త, వీరేంద్రగుప్త, పసుపుల వీరేష్‌గుప్త. గుద్దేటి సాయి , కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్త, నాయకులు ఇర్షాద్, కొప్పు కృష్ణ, సిద్దిగారి సురేష్,, పోతుగల్ల మహేష్, కొప్పు శ్రీకాంత్, సిద్దిగారి వెంకటేష్, అంజి, దాస్ బుచ్చిబాబు, వీరు, అమృతం, పాండు, భరత్, వంశీ, ఒగ్గు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దషాపూర్‌లో వృద్ధుల పెన్షన్ ఇవ్వడం లేదు



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దషాపూర్ గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ నెలాఖరు అవుతుంది ఇంతవరకు ఇవ్వడం లేదని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వృద్ధులు పడిగాపులు కాస్తున్నారు. పెన్షన్ ఇవ్వాల్సిన పోస్టుమెన్ ఇప్పుడు అప్పుడు అని కాలయాపన చేస్తు నెట్వర్క్ రావడంలేదని సాకులు చెప్పి వెళ్లిపోతున్నారని వృద్ధులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పెన్షన్ అమౌంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31) : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అదేశాల మేరకు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శతబ్ది టౌన్ షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికల సందర్భంగా శుక్రవారం బూత్ నెంబర్ 224, వెంకటగిరి కాలనీ, యూసుఫ్ గూడలో డోర్ టూ డోర్ ప్రచారంలో భాగంగా ప్రభుత్వ పతకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నవీన్ కుమార్ యాదవ్‌కి ఓటు వేసి గెలిపించాలని కోరినట్లు దేవునిపడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కాసు శ్రీనివాస్ రెడ్డి, అమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతిరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, దేవుని పడకల్ తాజామాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, పడకల్ గ్రామ ఎంపీటీసీ జోగు రమేష్, తలకొండపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిడుదవెళ్ళి తిరుపతి, రబ్బాని, ప్రసాద్, రఘుపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షుడికి రూ. 2.50లక్షల ఎల్.ఓ.సి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెః‌స కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ ఎమ్ఎన్‌జె ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ మేరకు ఆయనకు వైద్య ఖర్చులు మంజూరుచేయించాలని ఆర్కపల్లి మాజీ సర్పంచ్, డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య. యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డిలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆశ్రయించారు. దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దండు శేఖర్‌గౌడ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2లక్షల 50వేల రూపాయల వైద్య ఖర్చులను మంజూరుచేసింది. ఈ మేరకు ప్రభుత్వం ద్వారా దండు శేఖర్‌గౌడ్‌కు మంజూరైన 2.50లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ని శుక్రవారం హైద్రాబాద్ లోని తన నివాసంలో దండు శేఖర్‌గౌడ్ కుమారుడు దండు మహేష్‌గౌడ్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి అందజేసినట్లు ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నట్లు వారు వివరించారు.

## మీర్ పేట్ లో 'రాష్ట్రయ ఏకతా దివస్... సందర్భంగా 2కే రన్

### "సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలీస్ ఆధ్వర్యంలో ర్యాలీ.."




బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఏకతా దినోత్సవం (నేషనల్ యూనిట్ డే) ను పురస్కరించుకొని, మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శంకర్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో 2కే రన్ (రన్ ఫర్ యూనిటీ) నీ నిర్వహించారు.జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో, ఈ కార్యక్రమాన్ని ఇన్‌స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ రన్‌లో స్థానిక యువకులు, మీర్ పేట్ డి ఐ గౌర నాయుడు, ఎస్సైలు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్,పోలీసు సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శంకర్ కుమార్ నాయక్ మాట్లాడుతూ..సర్దార్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన ఏకతా మార్గంలో యువత నడవాలినీ అన్నారు. దేశభక్తి, ఐక్యత భావాలను బలోపేతం చేయడమే ఈ రన్ ఉద్దేశం, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహేశ్వర్ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు హాజరయ్యారు.

# ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారత తొలి ఉప ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ లో గల ఆయన విగ్రహానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషి అని, ఈసందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియా డారు. నిజాం మెడలు వంచి హైదరాబాద్ సం స్థానానికి వి ముక్తి కల్పించిన ధీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. దేశంలో 550కి పైగా ఉన్న సంస్థానాలను విలీనం చేసిన ఐక్యతమూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మ రణీయమన్నారు.

## నవంబర్ 2న మత్స్యకారుల మండల సదస్సు ప్రారంభం

- "మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.. టీ ఎం కె ఎం కె ఎస్ బాలాపూర్ మండల కమిటీ" - "కుక్కల నరేందర్ అధ్యక్షతన మత్స్యకారుల సమావేశానికి పిలుపు"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31):తెలంగాణ మత్స్యకారుల మత్స్యకారిక సంక్షేమ సంఘం (టీ ఎం కె ఎం కె ఎస్ ) ఆధ్వర్యంలో బాలాపూర్ మండల మత్స్యకారుల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు కుక్కల నరేందర్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో కుర్మల్ గూడ, నాదర్‌గుల్, జాల్‌పల్లి, మామిడి పల్లి గ్రామాల మత్స్యకారులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుక్కల నరేందర్ మాట్లాడుతూ..ప్రస్తుతం ప్రభుత్వ సహాయాలు సమయానికి అందకపోవడం, చెరువుల డీప్ డీసిల్టింగ్ పనులు నిలిచిపోవడం వల్ల మత్స్యకారులు కష్టాలు పడుతున్నారని అన్నారు.మత్స్యకారులకు సకాలంలో విత్తన చేప పిల్లలు అందించడంతోపాటు, చెరువుల శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో సుమారు 90 చెరువులు ఉన్నప్పటికీ, వాటిలో చాలా వరకు మత్స్యకారులకు వినియోగంలో లేవని, తక్షణమే చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. అలాగే ప్రతి గ్రామంలో మత్స్యకారుల సంఘం స్థాయిని బలోపేతం చేయాలని టీ ఎం కె ఎం కె ఎస్ మండల కమిటీ నిర్ణయించింది.సమావేశం సందర్భంగా నవంబర్ 2న ఉదయం 11 గంటలకు బాలాపూర్‌లో మత్స్యకారుల అవగాహనా సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు, మత్స్య శాఖ అధికారులు హాజరవుతారని కుక్కల నరేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేశ్, రాజయ్య, బిక్షపతి, సాయిరెడ్డి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ఏడు రోజుల సేవా శిబిరం విజయవంతం




బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31): గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, బడంగ్‌పేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ప్రత్యేక శిబిరం వాలెడిక్టరీ కార్యక్రమం హర్జనవాడ, నాదర్‌గుల్ గ్రామంలో ఘనంగా జరిగింది.డా. ఎన్. జ్యోతి, డా. చి. వెంకట్ రెడ్డి సమన్వయంలో నిర్వహించిన ఈ 7 రోజుల శిబిరంలో గ్రామ అభివృద్ధి, ఆరోగ్య శిబిరం, రక్తపోటు %డ% షుగర్ పరీక్షలు, ప్లాస్టిక్ వ్యతిరేక అవగాహన, పర్యావరణ పరిరక్షణ, విద్యా అవగాహన, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా. చి. ప్రసాద్ హాజరై, వాలంటీర్ల సేవా తత్వం మరియు క్రమశిక్షణను అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఎస్.పి. ఆనంద్ రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యూపీఎస్ పాఠశాల హెడ్‌మాస్టర్ లక్ష్మయ్య తదితరులు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించేలా ప్రేరణాత్మక సందేశం అందించారు.శిబిర విజయానికి సహకరించిన వైస్ ప్రిన్సిపల్ డా. చి. రాజ్‌కుమార్, అధ్యాపకులు డా. రామరాజు, డా. రేవతి, నరసింహ రాజు (గణితశాఖ), నరసింహ (భౌతికశాస్త్రం), కిరమై, కామర్స్ విభాగ బృందం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ముగింపులో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు సర్టిఫికేట్‌లు అందజేయగా, వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ శిబిర నివేదికను చదివి వినిపించి, ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు



బాలాపూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 31): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని, మీర్ పేట్ కార్పొరేషన్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు, బిజెపి ప్రధాన కార్యదర్శి ధ్యాసని తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నంది హిల్స్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మీర్ పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి హాజరై, సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అవకాశం దక్కినప్పుడు పటేల్ చేసిన త్యాగాలు, సేవలను గుర్తుచేసుకుంటూ, తెలంగాణకు నిజమైన స్వాతంత్రాన్ని అందించిన మహానీయుడు ఆయనేనని బిక్షపతి చారి పేర్కొన్నారు. ఉక్కుమనిషి స్ఫూర్తి రాబోయే యువతకు మార్గదర్శకం కావాలి. ఆయన సేవలను పాఠ్యాంశాల్లో చేర్చాలని, రాష్ట్ర ప్రభుత్వం పటేల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని" ఆయన డిమాండ్ చేశారు. యువత సర్దార్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లిక్కి కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మన్నెం రవీందర్ రెడ్డి, దంతోజు ప్రభాకర్ చారి, వల్లోజు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## ముఖం గుర్తించక ఇబ్బంది పడుతున్న పెన్షన్ దారులు



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 31): వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వడం కోసం కొత్త విధానంతో అధికారులకు మొబైల్ యాప్ ద్వారా ఇవ్వబడిన పెన్షన్ దారుల నమోదు ప్రక్రియ, పెన్షన్ దారులకు ఇబ్బందికరంగా మారింది. మండల కేంద్రంలోని గ్రామాల్లో గత వారం నుంచి పెన్షన్లు తీసుకుంటున్న వృద్ధాప్య లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పింఛన్ తీసుకుంటున్న తమకు తమ ముఖం ఫోటో తీసుకుంటున్న విధాన పద్ధతి ద్వారా, మొఖం గుర్తుపట్టక నాలుగైదు సార్లు ముఖ పరీక్ష చేయాల్సి వస్తుందని ఆవేదన చెందారు. పింఛన్ ఇచ్చే సదరు అధికారులు తమ కళ్ళు బ్లింక్ చేయండి అని చెబుతూ, పెన్షన్ దారుని వివరాలు రాకపోవడంతో పదే పదే కళ్ళు కదపండి అంటూ తమని ఇబ్బంది పెట్టడమే కాకుండా, పెన్షన్ ఇచ్చే అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారని పెన్షన్ తీసుకోవడంలో అలసట చెందిన వృద్ధులు తమ పరిస్థితి వివరించారు. గతంలో ఇచ్చే పెన్షన్ త్వరితగతిన పూర్తయ్యేదని, ఇబ్బందులు లేకుండా తమకు, అధికారులకు సులభంగా పని అయ్యేదని తెలిపారు. ఇప్పుడున్న పెన్షన్ ఇచ్చే విధానాన్ని సాంకేతికపరంగా మెరుగుపరిచి సులభతరం చేయాలని, మిషన్ లోపాలను పసిగట్టి పెన్షన్ ఇచ్చే అధికారులకు, తమకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

## హయత్ నగర్ కోర్టులో లేడీ బార్ అసోసియేషన్ గది దర్వాజా పూజ కార్యక్రమం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 31) : హయత్‌నగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లేడీ బార్ అసోసియేషన్ గది నిర్మాణం సందర్భంగా దర్వాజ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫర్హీనా బేగం మాట్లాడుతూ, బార్ అండ్ బెంచ్ మధ్య సమన్వయం కొనసాగించడం ద్వారా న్యాయ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.కేసులు త్వరగా పరిష్కారం అయ్యే దిశగా న్యాయవాదులు కృషి చేయాలని సూచించారు.అనంతరం మహిళా న్యాయ వాదులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ న్యాయ వాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దూగుంట్ల శ్రీధర్, హయత్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, స్టాండింగ్ కౌన్సిల్ సిక్కుల బిక్షమయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తాం



### నాగిల్ల, ఆర్కపల్లిలో వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరిపంటలను పరిశీలించిన ఏఈఓలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 31): తుఫాన్ వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని మాడ్గుల మండలం నాగిల్ల వ్యవసాయ క్లస్టర్ ఏఇఓ రాజేష్‌నాయక్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మాడ్గుల మండలంలో వ్యవసాయాధికారి అరుణకుమారి ఆదేశాల మేరకు అన్ని క్లస్టర్లలో ఏఇఓలు వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి, కూరగాయల పంటల వివరాలు నమోదుచేసుకొని నివేదించడం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలం నాగిల్ల , ఆర్కపల్లి, కొల్కులపల్లి, అందుగుల, మాడ్గుల, బ్రాహ్మణపల్లి వ్యవసాయ క్లస్టర్ పరిధిలోనిఆర్కపల్లికి చెందిన సిరుసవాడ శేఖర్‌కు చెందిన 20 ఎకరాల్లో సాగుచేసిన వరిపంటతో పాటు అదే గ్రామానికి చెందిన సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, సిరుసవాడ ముత్యాలుకు చెందిన వరిపంట దెబ్బతిన్నట్లు ఏఇఓ గురుప్రసాద్ పరిశీలించగా నాగిల్ల క్లస్టర్ పరిధిలో రైతు బండ శ్రీశైలంకు చెందిన వరిపంట వ ర్షాలకు నేలవాలి నష్టం వాటిల్లినట్లు ఏఇఓ రాజేష్‌నాయక్ గుర్తించారు. ఈసందర్భంగా ఆయా క్లస్టర్ల ఏఈఓలు మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టం వివరాలను ఏఓ అరుణకుమారి ద్వారా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.